www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 138 | ఆదివారం | 16, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమైనవి

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15(వార్త వేదిక సూర్య): ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ముఖ్యంగా పోలీసులకు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందింప జేసుకోవడంలో క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.

నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 3 రోజులపాటు నిర్వహిస్తున్న వార్షిక క్రీడలు, గేమ్స్ పోటీల ముగింపు సమావేశం శనివారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరికీ 24 గంటలు సేవ చేసే పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషమని అన్నారు. పోలీసుల కొత్త క్వార్టర్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని తెలిపారు. జిల్లాలో పోలీసులు మత్తు పదార్థాల నియంత్రణకు చాలా కృషి చేశారని, నల్గొండ జిల్లాను పూర్తిగా మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేదుకు కృషి చేయాలని కోరారు. మత్తుపదార్థాల కారణంగా యువత పక్కదారి పడు తున్నారని, అలా కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తెలిపారు. అలాగే జిల్లాను ప్రశాంతంగా ఉంచడంలోనూ , రానున్న రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో, సోదర మిగతా 2లో..

## తోడ్కల్ తీసి.. బట్టలు ఊడదీసి

# ఉరికించి కొడతాం..తోలు తీస్తాం

- పరిధి దాటితే తడాఖా చూపిద్దాం
- మీరు మనుషులేనా? మా ఇంట్లో ఆడబిడ్డలను తిడుతుంటే చూస్తూ ఊరుకోవాలా?
- కుర్చీలో వున్నా, ఏం చేయలేడని అనుకోవద్దు
- జర్నలిస్టుల తీరుపై విరుచుకుపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి
- అసలైన జర్నలిస్టులెవరన్న దానిపై సభలో చర్చ
- క్షేత్రస్థాయి వాస్తవాలు ఆవిష్కరించిన రేవంత్
- బ్లాక్‌మెయిల్, యూట్యూబర్ల జర్నలిజాన్ని కడిగేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- నియంత్రించాలని సీఎం సూచన



హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): అసలు జర్నలిస్టులు, నకిలీ జర్నలిస్టులను గుర్తించేది ఎలా?అసలు జర్నలిస్టులకు నిర్వచనం ఏమిటన్న చర్చకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా తెర లేపారు. ఆ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయి వాస్తవాలు ఆవిష్కరించారు. జర్నలిజం ముసుగులో జరుగుతున్న దందా, బ్లాక్‌మెయిల్ వ్యవహారాలను సభ ముందుంచారు. వీరిని ఎలా నియంత్రించాలన్న చర్చకు తెరలేపారు. ఆ సందర్భంగా ఆయన.. తోడ్కల్ తీసి బట్టలూడదీసి ఉరికించి కొడతాం. నేను సీఎంను కదా ఏమీ చేయలేరనుకోవద్దు అని యూట్యూబర్లకు హెచ్చరిక సంకేతం పంపారు.

"ఎవరు జర్నలిస్టులు? ఎవరు నకిలీ? జర్నలిస్ట్ సంఘాలను లిస్ట్ అడగండి అధ్యక్షా! ఆ లిస్ట్‌లో లేని వాళ్ళు క్రిమినల్స్! ముసుగులేసుకుని వాళ్ళు రాసే రాతలను చూసి విశ్లేషిద్దాం! తోడ్కల్ తీసి బట్టలు ఊడదీసి ఉరికించి కొడతాం. కుర్చీలో వున్నా, ఏం చేయలేడని అనుకోవద్దు. నేను ముఖ్యమంత్రిని. అధ్యక్షా మీరు అనుమతిస్తే ఒక రోజు జర్నలిస్ట్‌లపై చర్చ చేద్దాం. చట్టం తీసుకొద్దాం. పరిధి దాటితే తడాఖా చూపిద్దాం. మీరు మనుషులేనా? మా ఇంట్లో ఆడబిడ్డలను తిడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? తోలు తీస్తాం"....

ఇదీ ఇవాళ తెలంగాణ శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిజ్జంగా ఇప్పుడు అసలు పాయింట్ కు వచ్చారు అధ్యక్షా! అసలు ఎవరు జర్నలిస్టులు? ఎలా గుర్తిస్తారు? ప్రభుత్వ గుర్తింపు కార్డులు వున్న వాళ్లే జర్నలిస్టులా? అలా అయితే అందులో మిగతా 2లో..

## కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు..

# దావత్‌లు ఇచ్చే దోస్తులు

- వీళ్ళేనా?. బీఆర్ఎస్‌కు కావాల్సింది?
- కేసీఆర్ 100 సంవత్సరాల బతకాలి
- ఆయన ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి
- మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం.
- కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా?
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనమా వ్యవస్థలను నడుపుతున్నాం. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం, గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారు. మహిళా గవర్నర్‌ను అవమానించేలా వ్యవహరించారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, వ్యవస్థలను సంస్థలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతున్నాం. సీనియర్లమని, పదేళ్లు మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారు. వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచాం. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజలే తప్పు చేశారని బీఅరెస్ నేతలు అంటున్నారు. ప్రజలను తప్పు పట్టడం ఏమిటి? మీ స్టేచర్ పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా? బీఆరెస్ మారమార్చురీలో ఉందని నేను మాట్లాడా. కేసీఆర్ ను అనేంత కుంచిత బుద్ది నాకు లేదు. కేసీఆర్ 100 సంవత్సరాల బతకాలి. ఆయన ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం. రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధం. తెలంగాణలో మహిళలు నన్ను ఇంటిబిడ్డగా మిగతా 2లో..

## కేసీఆర్, హరీష్, కేటీఆర్.. ఇదిగో మీ నియోజకవర్గాల్లో

# రైతు రుణమాఫీ చిట్టా

- నియోజకవర్గాల వారీగా వివరాలు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి
- టీఆర్ఎస్ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రశ్నలకు ఘాటుగా.. సవివరంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఇచ్చిన సమాధానం



హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): టిఆర్ఎస్ నేతలు మాట్లాడితే తప్పుడు సమాచారం ఇస్తున్నారు .. మీలాగా ఆరు సంవత్సరాలు పెండింగ్‌లో పెట్టకుండా మేము మూడు నెలల్లోనే రైతు రుణమాఫీ చేశాం. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జనగామ నియోజకవర్గంలో, 2018లో టిఆర్ఎస్ హయాంలో ఐదు సంవత్సరాల్లో 124 కోట్లు రుణమాఫీ చేస్తే.. మా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే 263 కోట్లు రుణమాఫీ చేసింది. గజ్వేల్‌లో 2018లో 104.3 కోట్ల రుణమాఫీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం. గజ్వేల్‌లో 237.33 కోట్ల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. 2018లో సిద్దిపేటలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ- 96.62 కోట్లు. సిద్దిపేటలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణ మాఫీ 177.91 కోట్లు. సిరిసిల్ల నియోజకవర్గంలో, 2018లో 101.76 కోట్ల రుణమాఫీ చేసిన బీఆర్ఎస్. సిరిసిల్లలో రూ. 175.84 కోట్ల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభత్వంశాసనసభ ప్రాంగణంలోనూ రైతు రుణమాఫీ, రైతు భరోసా కు సంబంధించిన సమాచారం డిస్ప్లే చేస్తాం. ప్రతి సంక్షేమ పథకం వివరాలు లెక్కలతో సహా ఎమ్మెల్యేలకు ఇస్తాం. గ్రామాల వారీగా ఫ్లెక్సీ లపై డిస్ప్లే చేశాం. రైతు రుణమాఫీ మాత్రమే కాదు, సన్నాలకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రతి స్కీంకు సంబంధించిన వివరాలు లెక్కలతో సహా ఇస్తాం. మీలాగా పనులు చేయకుండా మేము ప్రచారం చేసుకోలేదు.. మిగతా 2లో..



తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి. డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. అధ్యక్ష కార్యదర్శులు బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి, సాదిక్, ఉపాధ్యక్షులు కే శ్రీనివాసరావు, సభ్యులు కంచెరాజు.





# ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దే

- కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారు.
- ఉత్తమ్.. పదవుల కోసం పెదవులు మూసుకున్నావు
- హుజూర్ నగర్‌ని ముంపుకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారు
- ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది..త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది..
- అసెంబ్లీలో హరీష్ రావు చిట్ చాట్

హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును రేవంత్ రెడ్డి కోరుకున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు. అందుకే సీఎం స్పీచ్‌ను బహిష్కరించాము. ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు. మిగతా 2లో..




# కేసీఆర్‌కి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

- బట్టలు ఊడదీసి ఊరేగిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తెలంగాణ సమాజమంతా వ్యతిరేకిస్తున్నది కాబట్టి తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించ లేమని, కాబట్టి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లా డుతూ... ఇద్దరు మహిళా మిగతా 2లో..

## ఇది ప్రజాపాలన కాదు

# ప్రజలను వేధించే పాలన

- 20 శాతం కమీషన్లు దండుకుని బిల్లులు చెల్లిస్తున్నారు.
- రేవంత్ పాలనపై ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, మార్చి 15, (వార్త వేదిక సూర్య): ఆర్థిక పరిస్థితి మాకెందుకు తెలియదు. హామీలన్నీ అమలు చేస్తాం అన్నారు. సంపద సృష్టిస్తాం.ప్రజలకు పంచుతాం అని ప్రగల్భాలు పలికారు. 15 నెలల పాలనలో ఊదు గాలింది లేదు.పీరు లేసింది లేదు. సగటున నెలకు రూ.10 వేల కోట్ల చొప్పున రూ.లక్ష 50 వేల కోట్లు అప్పు తెచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా ఒప్పుకుంది. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు. మిగతా 2లో..



# శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 15 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ శాసన మండలి సమావేశాల్లో భాగంగా శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించడానికి విచ్చేసిన తరుణంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ చిత్రంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , ఎమ్మెల్సీలు , తదితరులు ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# తోడ్కల్ తీసి.. బట్టలు ఊడదీసి ఉరికించి కొడతాం..తోలు తీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నిజంగా పని చేస్తున్న జర్నలిస్టులు సగం మంది కూడా ఉండరు. ప్రభుత్వమే ఎడా పెడా ఎవరికంటే వారికి గుర్తింపు కార్డులు ఇచ్చేసింది. నిజంగా పని చేస్తున్న వాళ్లలో సగానికి పైగా గుర్తింపు కార్డులు ఉండవు. ఎలా గుర్తిస్తారు అధ్యక్షా! ఎలా ఉరికించి కొడతారు? జర్నలిస్టులు పలు రకములు అధ్యక్షా! వెటరన్ జర్నలిస్టులు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు, ఫ్రీ లాన్స్ జర్నలిస్టులు, ప్రింట్ మీడియా జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, స్టాఫ్ రిపోర్టర్లు, స్ట్రింగర్లు, కంట్రిబ్యూటర్లు. వీళ్ళు కాకుండా సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇంచార్జులు, న్యూస్ ఎడిటర్లు, కార్టూనిస్టులు ఇంకా బోలెడు!. అఖరకు ప్రూఫ్ రీడర్లు కూడా. ఇక ప్రింటింగ్ మెషిన్ వర్కర్స్ నుంచి ఆఫీస్ అసిస్టెంట్ వరకు ప్రెస్ అని రాసు కుంటారు. వీళ్లందరిలో జర్నలిస్టులు ఎవరు అధ్యక్షా! ఎలా గుర్తిస్తారు అధ్యక్షా!

సరే వాళ్లంతా జెన్యూన్ అనుకుందాం కాసేపు! ఇక ట్యూబ్ పేరిట లక్షల మంది జర్నలిస్టులు పుట్టుకొచ్చారు అధ్యక్షా! రెండేళ్లు ఎక్కడో ఏదో ఛానెల్‌లో పని చేసి బయటకొచ్చి సొంత యు ట్యూబ్ పెట్టేసుకుంటారు. అనుభవం లేకున్నా, ఫోన్ ఉంటే చాలు జర్నలిస్ట్ అయిపోతున్నారు! వీళ్లందరిని ఏం చేయాలి? ఎవరు గుర్తిస్తారు?

ఇక ప్రభుత్వంలోకి రావడానికి రాజకీయ నాయకులే స్వయంగా తయారు చేసిన జర్నలిస్టులు ఉన్నారు. పెయిడ్ జర్నలిస్టులు అంటారు. రేటు కట్టి మరీ రాస్తారు. వసూలు చేసి ఆహా ఓహో అంటూ రన్నింగ్ కామెంట్రీ ఇస్తారు. వీళ్ళు కూడా జర్నలిస్టులే అధ్యక్షా! ఎవరి గొట్టం వారిదే! అవసరం వచ్చినప్పుడు వాళ్ళను వాడుకునేది రాజకీయ నాయకులే! ఇక ఏ పార్టీకి ఆ గొడుగు పట్టే జర్నలిస్టులు ఉన్నారు. వాళ్ళను పోషించేది కూడా రాజకీయ నాయకులే! వాళ్ళను ఏ కేటగిరిలో వేస్తారు అధ్యక్షా?

ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డు పట్టుకుని దందాలు, బ్లాక్ మెయిల్ చేసే కేటు జర్నలిస్టులు కూడా చాలా మంది ఉన్నారు! ఎవరు బిల్డింగ్ కడుతున్నారో చూసి బెదిరించడం, ఏదో రాసేస్తాం, స్టోరీ ప్లే చేస్తాం, ఆ అనుమతులు లేవు అంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసే జర్నలిస్టులు ఉన్నారు అధ్యక్షా! అంతే కాదు, వీళ్ళను మించి మరో కిలాడీ దందా, బ్లాక్ మెయిల్ చేసే వాళ్ళు ఉన్నారు! ఏదొక రియల్ ఎస్టేట్ కంపెనీ పై అవాకులు చెవాకులు రాసేసి, చివర్లో మిగతా భాగం రేపు అని రాసి బెదిరించి భయపెట్టి వసూలు చేసే జర్నలిస్టులు ఉన్నారు! వీళ్ళను ఏ కేటగిరిలో గుర్తిద్దాం అధ్యక్షా?

ఇక సోషల్ మీడియా జర్నలిస్టులు! ప్రతి పార్టీకి ఒకటి కాదు పది కాదు వందల్లో జర్నలిస్టులు పని చేస్తున్నారు! ప్రతి రోజు ఎదుటి పార్టీని ఏదొక విధంగా విమర్శించడమే ఈ జర్నలిస్టుల పని! వీళ్ళను ఏ కేటగిరిలో వేయాలి అధ్యక్షా! ఏదొక పేరు పెట్టుకుని స్టార్ హెూటల్స్ లో జరిగే ప్రెస్ మీట్లకు అటెండ్ అయ్యే బ్యాచ్ కూడా ఉంది! ఆడిటోరియాల్లో జరిగే ప్రదర్శనల దగ్గర కూడా భయపెట్టి పెద్ద పెద్ద పత్రికల పేర్లు చెప్పి అడుక్కునే నకిలీ జర్నలిస్టులు ఉన్నారు! వాళ్ళ దగ్గర కూడా ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఉంటాయి అధ్యక్షా అదే విచిత్రం!

ఇలా అందరినీ పెంచి పెద్ద చేసింది రాజకీయ పార్టీలే అధ్యక్షా! ప్రెస్ మీట్ పెట్టాలంటే భయపడిపోతున్నారు! వందల మంది వస్తున్నారు! తాంబూలం ఇవ్వనిదే వెళ్ళరు! జీతాలు ఇవ్వకుండా కేవలం లోగో గొట్టాలు, ఐడి కార్డులు ఇచ్చి తరుముతున్న మీడియా యాజమాన్యాలది తప్పు! వాళ్ళను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు, రాజకీయ ప్రతినిధులది తప్పు! మధ్యలో మీడియా సంఘాలు ఏం చేస్తాయి అధ్యక్షా! వారి మాట ఎవరు వింటున్నారు? ఏ యాజమాన్యం వాళ్ళను గుర్తించింది?

అసలు పాయింట్ కు వచ్చారు అధ్యక్షా! ప్రక్షాళన చేయండి! అసలు ఎవరో నకిలీ ఎవరో, పెయిడ్ ఎవరో, రాసే వాళ్ళు ఎవరో, రాయని భాస్కరులు ఎవరో, గుర్తింపు కార్డులు పొందిన వాళ్ళు జర్నలిస్టులు అవునో కాదో, గుర్తింపు కార్డుల వ్యాపారం ఎవరు చేస్తున్నారో, అసెంబ్లీ లో కావచ్చు, సచివాలయంలో కావచ్చు! గుర్తింపు కార్డులు పొంది తిరుగుతూ పైరవీలు చేసుకుంటున్న జర్నలిస్టులు ఎవరో, అసలైన జర్నలిస్టులు ఎవరో లెక్కలు తీయండి అధ్యక్షా! ప్రక్షాళన చేయండి! నిజమైన జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఈ న్యాయం కోసమే ఎదురు చూసి అలసిపోయారు! ప్రక్షాళన చేయండి అధ్యక్షా!



## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్సీ నెల్లికంట సత్యం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15.(వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకులు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు ఈటి నరసింహ ఉన్నారు.

### ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్‌కి

## బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డ్

**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 2024 ఆగస్టు 15 న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్) అవార్డ్స్ ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ కి అవార్డు దక్కింది. ఈనెల



సోమవారం 17న హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నాడు. గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరి ప్రశంసలు పొందాడు. తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు గుర్తింపుని తెచ్చాయి . ముచ్చర్ల విజయ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది, ప్రజ సమస్యలను ఎత్తిచూపుతు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలం లో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపుని తెచ్చాయని ఈ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

## గ్రూప్-1లో సత్తా చాటిన ఎల్లబోయిన రుచిత



**దేవరకొండ మార్చి 15, (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రూప్ -1 పరీక్షలో చెత్త చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థునీ పోటీ పరీక్ష ఏదైనా కొండ మల్లెపల్లి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులే ముందంజ ఇటీవల విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రుచిత D/O రవి మొదటి ప్రయత్నంలోనే 502.5 మార్కులు సాధించింది.

మొదటి ప్రయత్నంలోనే ఇంతటి విజయం సాధించినందుకు గాను అటు తల్లిదండ్రులకు ఇటు తను చదివిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి మంచి పేరు తెచ్చిన రుచితకు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ శ్రీ కట్ట వెంకటరెడ్డి , ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఉండ మల్లెపల్లి మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు

## జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్య రమేష్ నాయక్



**దేవరకొండ మార్చి 15, (వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి పై అసెంబ్లీలో విధించిన సస్పెన్షన్ను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్య రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం సబబు కాదన్నారు. గత పది సంవత్సరాలు మంత్రిగా చేసి అనుభవం ఉన్న వ్యక్తికి సభలో మాట్లాడరాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం విజ్ఞతలేని విషయమే అన్నారు. కక్షపూరితంగా కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగిపారేస్తారన్న భయంతో ఏదో సాకు చూపించి అసెంబ్లీ కి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రజానాయకుడని ప్రజల మధ్యనే కాంగ్రెస్తో తేల్చుకుంటాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ హామీ కూడా నెరవేరలేదని విమర్శించాడు. పంటలకు నీరు అందక రైతులు గోడు గోడున విలపిస్తుంటే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రైతుల పొలాలకు వెళ్లి వారి ఇంటికి వెళ్లి ఓదారుస్తున్న గొప్ప దయాహృదయుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో మూల్యం చెల్లించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వం పై అతి త్వరలో తిరగబడతారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్‌ని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):** టి ఎస్ పి జె ఎ 2024 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డుకు ఎంపికైన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ ని శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో అభినందించిన రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.




## ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారు. 299 టిఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్ దే.ఢిల్లీలో రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లి ఎందుకు ఒప్పుకొని వచ్చారు? పోతిరెడ్డిపోతిరెడ్డి కోసం పీజేఆర్ కొట్లాడాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసు కున్నావు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించ లేదు.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింప చేశాంతెలంగాణ కోసం మేము ఆ రోజు 6 మంత్రి పదవులు వదులుకున్నాం. ఉత్తమ్ చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారు. ఆ తర్వాత శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. సెక్షన్ 3ని సాధించింది కేసీఆర్. 573 టిఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది మేము.. ద్రోహ చరిత్ర ఉత్తమ్ ది. త్యాగ చరిత్ర బీఆర్ఎస్ ది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్కారణం. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మంకి నీళ్లు ఇవ్వగలిగాం. ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ ని ముంపుకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నాం.

## కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు..
# దావత్‌లు ఇచ్చే దోస్తులు

మొదటి పేజీ తరువాయి..

చూసుకున్నారు. ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాలని ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం.రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది.స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యత మహిళా సంఘాల కు ఇచ్చాం. 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాల కు ఇచ్చాం 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చాము..

బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశాం. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నాం.కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చాం.రేవంతన్నా అని ఆడబిడ్డలు నన్ను ఒక అన్నలా చూస్తున్నారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని మేం ప్రయత్నిస్తున్నాం.

అన్ని యూనివర్సిటీ వీసీ నియామకాల లిస్టు తీద్దాం. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దాం.వాళ్ల విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు నాపై కోపం ఉండొచ్చు. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? గవర్నర్, స్పీకర్ లను గౌరవించరు. ఏకవచనంతో సంభోదిస్తున్నారు. పైగా సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్ లు ఇచ్చే దోస్తులు వీళ్ళేనా?. బీఆరెస్ కు కావాల్సింది? తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్ కు పట్టదా?

నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు , పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదు? దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర మా ప్రభుత్వానిది. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను, 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర మాది.కేసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే అభ్యంతరం లేదు.

## రెండోసారి నేనే!

- భవిష్యత్తులో నేను చెప్పిందే జరుగుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** రెండోసారి నేనే ముఖ్యమంత్రి అవుతా. మొదటిసారి బిఆర్ఎస్ పై వ్యతిరేకతతో మాకు ఓటేశారు. రెండోసారి మాపై ప్రేమతో ఓటు వేస్తారు.. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు.. నేను పనిని నమ్ముకుని ముందుకు వెళు తున్న. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం.. 25 లక్షల పైచీలుకు రుణమాఫీ జరిగింది. ఒక్క కుటుంబంలో నలుగురు ఉన్న రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి.కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తా. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు.గతంలో నేను చెప్పిందే జరిగింది. భవిష్యత్తులో నేను చెప్పిందే జరుగుతుంది. జనాభా లెక్కల గురించి జిల్లా జిల్లా కలెక్టర్లను కేంద్రం బడ్జెట్ అంచనాలు అడిగింది.2026 లో పూర్తి చేసి 2027 లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారనే అంచనా ఉంది. దీనికి అనుగుణంగా కేంద్రం డిలిమిటేషన్ కు సమాయత్తమవుతోంది.. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా మా ప్రయత్నాలు చేస్తున్నాం.

### కేసీఆర్, హరీష్, కేటీఆర్.. ఇదిగో
## మీ నియోజకవర్గాల్లో రైతు రుణమాఫీ చిట్టా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని యూనివర్సిటీలను గాలికి వదిలేస్తే మేము 12 మంది వీసీలను నియమించాం.సమాజంలో వెనుకబడిన వర్గాలను సైతం తీసుకున్నాం.. వంద సంవత్సరాల చరిత్ర కలిగినఉస్మానియా యూనివర్సిటీకి మొదటిసారి మా ప్రభుత్వం ఒక దళితుల్ని వీసీగా నియమించింది.. నగరం నడిబడ్డన ఉన్న మహిళ యూనివర్సిటీకి మీరు ఎప్పుడైనా వెళ్లారా? మేము యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి.. కలియతిరిగి పాత వారసత్వ భవనాల మరమ్మతుకు వెంటనే 15 కోట్లు విడుదల చేశాము. ఇవి కాకుండా 540 కోట్లు బిల్డింగులు కట్టడానికి వెంటనే ఆదేశాలు ఇచ్చాం. ఇది బంధం. మా అనుబంధం. ముఖ్యమంత్రి మా రాష్ట్ర ప్రభుత్వ కమిట్మెంట్.ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నా భూతో న భవిష్యత్తు.

20 ఎకరాల్లో డిజిటల్ బోర్డులు, క్రికెట్, ఫుట్బాల్ మైదానాలు, బోధన సిబ్బంది అక్కడే ఉండేలా నిర్మాణాలు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా ఒకేసారి 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేయలేదు. మేము ఒక్కో స్కూలు 200 కోట్లతో నిర్మిస్తున్నాం. ఇది మా సీఎం కమిట్మెంట్. ఎస్ సి ,బి సి, ఎస్ టి వర్గాలు విద్యారంగంపై మా ప్రభుత్వ కమిట్మెంట్ ఇది. మన పిల్లలు ప్రపంచంతో పోటీపడాలని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపించి.. మహేంద్ర వంటి పారిశ్రామిక వేత్తలను పిలిచి వారికి కావాల్సిన నైపుణ్యాలు విద్యార్థులకు నేర్పించి రిక్రూట్మెంట్‌కు అవకాశాలు కల్పిస్తున్నాము. పరిశ్రమలకు అవసరమైన నిపుణులను అందించేందుకు 65. ITI లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లుగా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యమంత్రి కి సమయం లేదు విద్యాశాఖను పట్టించుకోవడం లేదంటూ భావించడం సరైనది కాదు. సీఎం రేవంత్ రెడ్డి విద్యా శాఖకు చేస్తున్న సేవలు చూస్తే గర్విస్తున్నాం. మీ సీఎం లాగానే మా సీఎం కూడా ఉండాలని ఊహించుకుంటే ఎట్లా? 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం, మరో ఆరువేల ఖాళీల భర్తీకి కృషి చేస్తున్నాము. 22,000 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. మీరు 12 పట్టించుకోకుండా మీరు నిర్వీర్యం చేసిన విద్యాశాఖలో 36,000 మంది ఉపాధ్యాయులను బదిలీ చేసాం. మీరు ఒక యూనివర్సిటీ, ఆయనకు ఒక యూనివర్సిటీ ధారాదత్తం చేసుకున్నారు. రాష్ట్ర ప్రజలకు లబ్ధి జరగద్దు అనేది మీ ఆలోచన, రాష్ట్ర ఖజానా మీలాంటి రాజకీయ నాయకుల కోసం కాదు... పైసా పైసా జమ చేస్తాం పేదలకు పంచుతాం.

## ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమైనవి

(మొదటి పేజీ తరువాయి)

భావంతో కలిసిమెలిసి జరుపుకోవడంలో ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, పోలీసులు ఎల్లప్పుడూ శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రెవెన్యూ ,పోలీస్ క్రీడ పోటీలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. పోలీసులకు క్రీడా స్పూర్తి చాలా అవసరం అని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమైనప్పటికీ క్రీడల ద్వారా అనేక అంశాలను నేర్చుకోవచ్చని, విజయం కంటే కృషి గొప్పదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ వార్షిక క్రీడలు, గేమ్స్ పోటీల సందర్భంగా సుమారు 600 మంది పోలీసులు పాల్గొన్నారని తెలిపారు. నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ తో పాటు, అన్ని డివిజన్ల పోలీసులు ఈ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన పోలీస్ లు జిల్లా పోలీసులలో ఉన్నారన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో సిసి రోడ్లతో పాటు, డార్మెటరీ గదుల మరమ్మతుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడిగిన వెంటనే సహాయం చేసినందుకుఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రీడలలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కాగా మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆర్ అండ్ డి శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బహుమతులను అందజేశారు.

## ఇది ప్రజాపాలన కాదు ప్రజలను వేధించే పాలన

(మొదటి పేజీ తరువాయి)

రైతు బీమా ప్రీమియం కట్టలేదు. సాగునీళ్లు రాలేదు. పంటల కొనుగోళ్లు జరగడం లేదు. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదు. కేసీఆర్ కిట్ ఆగింది. న్యూట్రిషన్ కిట్ మాయమైంది. దవాఖానాల్లో మందులు లేవు. వరంగల్ దవాఖాన నిర్మాణం నిలిపేశారు. TIMS దవాఖానల నిర్మాణం ఆపేశారు. కాళేశ్వరం మరమ్మతులు చేయకుండా.. రైతులకు సాగునీళ్లు ఇవ్వకుండా కన్నీరు పెట్టిస్తున్నారు పాలమూరు రంగారెడ్డి పనులు పడావు పెట్టారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందక విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు .విషాహారం తిని ప్రాణాలు తీసుకుంటున్నారు.దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు.. తెచ్చిన అప్పులను 20 శాతం కమీషన్లు దండుకుని బిల్లులు చెల్లిస్తున్నారు. కాంగ్రెస్ పాలన దేశ రాజకీయ చరిత్రలోనే మాయని మచ్చ

రైతులు, రైతుకూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత, ప్రజలు, సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ 420 హామీలను చూసి మోసపోయాయి. ఇది ప్రజాపాలన కాదు. ప్రజలను వేధించే పాలన..

## కేసీఆర్‌కి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులను అరెస్టు చేశారని, ఆ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఎవరైనా విమర్శిస్తే బట్టలు ఊడదీసి ఊరేగిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.


తెలంగాణ చరిత్రలో ఇది చీకటి రోజని స్పష్టం చేశారు. మహిళలను రాజకీయాల్లోకి రావాలని పిలుపునిస్తూనే, తన ఇంట్లోని మహిళలను తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూనే, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని అంటూనే ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదు అని సూచించారు.

గతంలో కేసీఆర్‌తో పాటు తమ కుటుంబంలోని చంటి పిల్లలను కూడా వదిలిపెట్టకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు అవి తిరిగి ముఖ్యమంత్రికే వస్తున్నాయని చెప్పారు. "మనం కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం. ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుంది. గత ఐదు ఆరు సంవత్సరాలలో వాళ్లు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నది. అది ఎవరు చేయిస్తున్నది కాదు. "అని వ్యాఖ్యానించారు.

మంత్రులు కూడా చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారని, సభలో ఉంటే ఉండండి లేదంటే వెళ్లిపోండి అని చాలా దురుసుగా దురా హంకారంతోటి బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను ఉద్దేశించి మాట్లాడారని విమర్శించారు. ఇటువంటి అహంకార పూరితమైన వ్యాఖ్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మండలిలో ప్రతిపక్ష నేత మధుసూజనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని మండిపడ్డారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బాధితులు

**మిర్యాలగూడ మార్చి 15 (వార్త వేదిక సూర్య):** దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన కపురతండా, మోదుగులకుంట గ్రామాలలోని ఆర్ & ఆర్ బాధితుల ఉద్యోగాల గురించి మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బాధితులను తీసుకొని హైదరాబాద్ నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారిని మరియు సి ఎం డి గారిని ప్రజా భవన్ లో కలవడం జరిగింది... వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం గారు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగా నియామకాల తేదీని ఖరారు చేసి ప్రతీ ఒక్క బాధితుడికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తా మని హామీ ఇవ్వడం జరిగింది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## బేగంపేట రైల్వే స్టేషన్ పనులు 90% పూర్తయినాయి

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్ మార్చి 15(వార్తా వేదిక సూర్య): బేగంపేట రైల్వే స్టేషన్ పునరుర్ధరణ పనులు 90 శాతం పూర్తయినయని కేంద్ర మంత్రి బొగ్గు, గనుగుల శాఖ మాత్యులు గంగరపు కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం రైల్వే స్టేషన్ పునరుర్ధరణ పనులను అధికారులతో కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం ఆయనా మీడియాతో మాట్లాడుతూ... రూ: 38 కోట్ల రూపాయలతో పునరుర్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఫేస్ - 1 లో భాగంగా రూ: 28 కోట్ల రూపాయలతో పనులు పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఫేస్ -2 లో భాగంగా రూ:10 కోట్లతో పనులను చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ స్థానిక బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎల్ బి నగర్, మార్చ్ 15 (వార్త వేదిక సూర్య): బియన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ ఫేస్ 2 కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి శనివారం వినతి పత్రం అందజేసారు. కాలనీలో కరెంటు స్తంభాలు, డ్రైనేజ్, వాటర్ పైప్ లైన్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే



ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలోకి ప్రవేశం మార్గం కోసం సాహెబ్ నగర్ స్మశాన వాటిక కరెంట్ ఆఫీస్ వద్ద నుంచి గాయత్రి నగర్ ఫేస్ 4 వరకు భూగర్భ డ్రైనేజ్ పనులు పూర్తయినందున నూతన రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో దశలవారీగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.
ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ కుమార్, ట్రెజరర్ శాంతిశ్రీ, అడ్వైజర్ రామకృష్ణ గౌడ్, శ్రీరాములు గౌడ్ తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

సికింద్రాబాద్ మార్చి 15(వార్త వేదిక సూర్య): రంజాన్ వేడుకలు పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం లోని మహమ్మద్ గూడ లోని శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభా



తృత్వాన్ని చాటుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాల ప్రజల సహా జీవనానికి ప్రతీకని అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్దుల్, మునావర్, యువ నేతలు కిషోర్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు?

## శ్రీ రామలింగేశ్వరరుని స్వామిని గరుడ సేవలో ఊరేగింపు

మోత్కూరు, మార్చి 15 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాడు శ్రీ రామలింగేశ్వరుని ఆ ఆలయం నుండి కొత్త బస్ స్టాండ్, శ్రీకాంత్ చౌరస్తా , పాత బస్టాండ్ ఎస్.బి.ఐ బ్యాంక్ మీదుగా అంభేత్కర్ చౌరస్తా వరకు గరుడ సేవను పల్లకీ లో భక్తులు మోస్తూ ఊరేగింపుగా వెళ్లారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఉపాధ్యక్షుడు బుర్ర యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, గడ్డం నర్సింహ్మా, గుండు శ్రీను నేత, పాలోజు శేఖర చారి, పట్టురి అంజయ్య, కోల శ్రీను మర్రి ఆనందం బీసు యాదగిరి, బోడ భాస్కర్, కొండ అనిల్ సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

**రాష్ట్ర సదస్సులో వివిధ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి.**

హైదారాబాద్, మార్చి15, వార్త వేదిక సూర్య: బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో వివిధ ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర సదస్సు ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న బడ్జెట్ సమావేశాల్లో మెరుగైన విద్యా ప్రమాణాల కోసం 15శాతానికి తగ్గకుండా నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామిని నెరవేర్చాలని ప్రభుత్వానికి ఈ వేదికపై నుండి నేతలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విద్యా బడ్జెట్ కేటాయింపులపై ప్రాముఖ్యత గల చర్చలో భాగంగా వారు మాట్లాడుతూ..

గత 10 సంవత్సరాల్లో రాష్ట్ర విద్యా బడ్జెట్ సగటున కేవలం 6.6% మాత్రమే కేటాయించ బడింది అన్నారు. ఇది దేశ సగటు 14.7% కన్నా ఎంతో తక్కువ. అని ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో అయినా విద్యకు 15% కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. విద్యా నిధుల అసమతుల్యత వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం తగ్గిపోతుండగా, పేద మరియు మధ్య తరగతి కుటుంబాలపై పెను భారంగా




మారుతోందని, అదేవిధంగా నాణ్యమైన విద్య దొరకక నిరుపేద విద్యార్థులు చదువుకున్న నిరక్షరాస్యులుగా మారుతున్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేర్లు కూడా రాయలేక పోతున్నారని వక్తలు అభిప్రాయాలు వ్యక్తం చేసారు. అదేవిధంగా ఈ సమావేశంలో విద్యావిశ్లేషకులు, విద్యార్థుల ప్రతినిధులు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు. 'రాష్ట్ర సదస్సు' ఉద్దేశ్యం, మరియు లక్ష్యాలను గురించి వక్తలు వేదికపై నుండి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సి.ఆర్.పి.ఎఫ్), దళిత బహుజన ఫ్రంట్ (డి.బి.ఎఫ్), ఎం.వి. ఫౌండేషన్ (ఎం.వి.ఎఫ్)తల్లుల సంఘం (మదర్స్ అసోసియేషన్), నెట్‌వర్క్ ఫర్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్.పి.సి.ఆర్)

ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక (ఎన్.ఎ.పి. ఎం), సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్.డి.ఎఫ్), తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టి.పి.జె.ఏ.సి), నెట్వర్క్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్.పి.సి.ఆర్), సేవ్ ఎర్త్ ఫౌండేషన్ (ఎస్.ఇ. ఎఫ్), అభ్యుదయ ఎద్యుకేషనల్ సొసైటీ( ఎ.ఇ.ఎస్), స్వేచ్ఛ, కోవా స్వచ్ఛంద సంస్థ తదితర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి.

## రాచకాలువ సర్వేను త్వరగా సర్వే పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

ఎల్ బి నగర్, మార్చ్ 15(వార్త వేదిక సూర్య): పురాతన రాచకాలువను త్వరగా సర్వే చేయాలని ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం తన కార్యాలయంలో ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. ఎంతో ప్రాచీన నేపథ్యం ఉన్న రాచకాలువ నిజాం కాలంలో తుర్కయంజాల్ మసాబ్ చెరువు నుండి హయత్ నగర్ కుమ్మరి కుంట వరకు రైతుల పొలాలకు నీరు ఇవ్వడానికి నిర్మించిందని తెలిపారు. ఈకాలువ తుర్కయంజాల్,ఇంజాపూర్,సాహెబునగర్ కలాన్,హయత్ నగర్ గ్రామాల మీదుగా ప్రవహిస్తుందన్నారు. సాహెబునగర్ కలాన్, హయత్ నగర్ లోని పలు చోట్ల కబ్జాకి గురవుతుదని కాలువ పక్కన నేడు పెద్ద పెద్ద బహుళ అంతస్థులు,గ్రామ పంచాయతీ వెంచర్ లు వెలిసి కొన్ని చోట్ల




రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కాలువను తమ వెంచర్ లో కలిపేసుకున్నారని పేర్కొన్నారు. 2020-2021 లో ఈ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు నీరు పోయే దారిలేక అనేక కాలనీలు ముంపుకు గురయ్యాయని భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చిన రాచకాలువ పక్కన ఉన్న కాలనీలు ముంపుకు గురికాకుండా ఉండాలంటే,వరద నీరు ఈ కాలువ గుండా ప్రవహించి చెరువులోకి చేరాలని తెలిపారు. సాహెబునగర్ కలాన్ హయత్ నగర్ గ్రామాల్లో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రాచకాలువను పునరుద్దరించాలన్నారు. బి.ఎన్.రెడ్డి.నగర్ శివార్లో ఉన్న దాదాపు 30 కాలనీలో భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చిన వరద ముంపుకు గురికావొద్దని రాచకలువను పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈసమావేశంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, హయత్ నగర్ తహసీల్దార్ జానకి, ఇరిగేషన్ డిఈ శుక్లజ, ఏఈసతీష్,సర్వేయర్ జ్యోతి పలు కాలనీవాసులు గాయత్రి నగర్ ఫేస్ 4 అధ్యక్షులు గౌరీశెట్టి మనోజ్,శ్రీ వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ,శ్రీ పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు తెరేటిపల్లి శ్రీశైలం,గాయత్రి నగర్ ఫేస్ 3 అధ్యక్షులు రాజుగౌడ్, క్రిస్టల్ విల్లాస్ అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీగాయత్రినగర్ అధ్యక్షులు సూర్య నాయక్ పాల్గొన్నారు.


## విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

**తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యూకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్.**

**భాస్కర విద్యా సంస్థల్లో ఘనంగా 25వ వార్షికోత్సవం**

మొయినాబాద్ మార్చ్ 15 (వార్త వేదిక సూర్య): విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అప్పుడే మంచి విజ్ఞానంలో ఉన్నత విద్యలో ముందుకువెళతారని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యూకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ.నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి సమీపంలో గల భాస్కర విద్యా సంస్థల్లో 25వ వార్షికోత్సవాన్ని విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యూకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్తో పాటు తెలంగాణ ఆంటి ఆర్కోటిక్స్ బ్యూరో ఐపీఎస్ అధికారి రూపేష్, ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కమాండ్ ఇంటిలిజెన్స్ అధికారి మనోజ్ కూసంసింగ్లు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి సిల్వర్ "బ్లీ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు




కోగలుగుతామని సూచించారు.

ఇందుకు గాను స్వచ్ఛమైన పౌష్టికాహారం, సరిపడా నిద్ర, వ్యాయామం ఎంతో అవసరం అని తెలిపారు. ఉన్నత విద్యలో పట్టుదల, కృషి ఉంటే మీ భవిష్యత్తుకు బంగారు బీటలు వేసుకుంటారని తెలిపారు.

ఉన్నత స్థాయిలో మిమల్ని చూడడానికి తల్లిదండ్రులు శ్రమిస్తున్న కష్టం ఎంతో విలువైందని వారి త్యాగ సమయాన్ని విద్యార్థులు నిరూపించాలని తెలిపారు. జేబీ విద్యా సంస్థల్లో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడడం అభినందిం చారు. అనంతరం ఐపీఎస్ అధికారి సి.హెచ్.రూపేష్, ఆయా రాష్ట్రాల కమాండింగ్ అధికారి మేజర్ కూనన్సింగులు మాట్లాడుతూ విద్యార్థులలో క్రమ శిక్షణ ఎంతో అవసరం అన్నారు. తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించినప్పుడే మీలో మంచి ఆలోచన శక్తి పెరుగుతుందని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ మునుముందు మంచి భవిష్యత్తులో ఉంటూ ఇతరులకు సహాయపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు. జేబీ గ్రూప్ విద్యా సంస్థల్లో అన్ని విధాల కళాశాలలు ఉండడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కృష్ణారావు, బిఎంసీ డైరెక్టర్ దీపిక, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ కృష్ణమాచారి, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భావవ్యక్తీకరణకు భాష ప్రధానం.. తెలుగు భాష మనకు అమ్మ లాంటిది

**- మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్**

పెద్ద శంకరంపేట్, మార్చి 15(వార్త వేదిక సూర్య) బావ వ్యక్తీకరణకు భాష ప్రధానమని తెలుగు భాష మనకు అమ్మ లాంటిదని సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలో శ్రీ సాయి చైతన్య స్కూల్ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సెర్మని లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. విద్యార్థులు పాఠశాల స్థాయిలో చదివే మాతృభాష మనకు నైతిక విలువలను బోధిస్తుందని క్రమశిక్షణతో కూడిన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుదల కోసం చేసే పరిశ్రమ స్వీకరించే విద్యార్థుల నైతిక విలువలను బట్టి వారి ఎదుగుదల ఉంటుందని అన్నారు. విద్యార్థులకు చదువుకునే సమ



యంలో అనేక రకములైన ఇబ్బందులు ఉన్నప్పటికీ దృఢ సంకల్పంతో మనసా వాచా కర్మణా విద్యలోపట్టుదలతో కృషి చేసే విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుంటారని తెలిపారు.. జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదగాలనే సంకల్పంతో ముందుకు సాగే వాళ్లకు విజయం తప్పక వరుస్తుందని తెలిపారు.. గ్రాడ్యుయేషన్ సెర్మని సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనిపించిన విద్యార్థులకు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి వెంకటేశం పాఠశాల కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్.. భువనేశ్వర్ గౌడ్.. పట్కరి మహేష్.. ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం...

**మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మూడోస్థానం.**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి.**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15 (వార్త వేదిక సూర్య):

రాజకీయాలలో మహిళలను ముందంజలో ఉంచేందుకు జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి విధంగా పని చేస్తున్నామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లా మూడో స్థానంలో ఉందని తెలిపారు.

మహిళా కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలలో చోటు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.

మరికొందరికి త్వరలోనే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేసి సభ్యత్వం ఇచ్చేందుకు మెంబర్ షిప్ డ్రైవ్ చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన విజయవంతం చేసే దిశగా పనిచేయాలని కోరారు.

చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు.

దీనిపై త్వరలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి శ్రీలత రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జానకి, కందిమల్ల నాగమణి రెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, చింతపల్లి సదాలక్ష్మి, కార్యదర్శి



జక్కలి లలిత,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, స్వరాజ్యలక్ష్మి , రుద్రమ్మ, నిర్మల, నవనీత, స్వరూపారెడ్డి, లింగమ్మ, కారింగు పల్లవి, లలిత, పందిరి రాధా, ఏ పద్మ, పావని, పరమేశ్వరి, సిహెచ్ .రంగమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ మీర్జా రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పిన గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో,(వార్త వేదిక సూర్య): ఎమ్మెల్సీ మీర్జా రెహమత్ బేగ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం శాసన మండలిలోని తన ఛాంబర్‌లో రెహమత్ బేగ్‌ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అమీర్ అలీ ఖాన్,ప్రభాకర్ రావు , ఎగ్గే మల్లేశం, దామోదర్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తదితరులు కూడా పాల్గొన్నారు .

# ఆరెగూడెం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న స్మశాన వాటిక పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభించాలి

- సిపిఎం పార్టీ మండల బృందం పరిశీలన
- పేరుకే డంపింగ్ యార్డ్ గ్రామంలో ప్రజల ఇండ్ల వద్ద సేకరించిన చెత్తాచెదారం ను అందులో పోసి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్‌ను కొనసాగించాలి.
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు...
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు డిమాండ్.







**మోటకొండూరు,మార్చి 16(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలోసిపిఎం పార్టీగ్రామ శాఖ ఆధ్వర్యంలోఅసంపూర్తిగా ఉన్న స్మశాన వాటికను మరియు చెత్తాచెదారం వేయకుండా వాడకుండా ఖాళీగా ఉన్న డంపింగ్ యార్డ్ ను సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ మండల బృందం పరిశీలన చేయడం జరిగిందని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భోలగాని జయరాములు సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు సంయుక్తంగా పార్టీ కార్యకర్తలతో పరిశీలన చేసి పాల్గొని మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు జరగకుండా నూతన వైకుంఠ దామాలు స్మశానవాటికలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ఆరేగూడెం గ్రామంలో నిర్మించినటువంటి స్మశాన వాటిక పనులు నత్త నడకగా అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని ప్రజల ఇబ్బందులు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వైకుంఠధామం కమాన్ ని నిర్మించకుండా అడ్డుపడుతున్న ప్రైవేటు వ్యక్తులపై ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు పేరుకే డంపింగ్ యార్డ్ అని ఊరంతా పిలుస్తున్నారని అది మాత్రం ఖాళీగా ఉన్నదని గ్రామంలో ప్రజల ఇళ్ల వద్ద సేకరించిన చెత్తాచెదారం పోయకుండాతడి చెత్త పొడి చెత్త వేరు చేయకుండా డంపింగ్ యార్డ్ ఖాళీగా ఉందని అందులోనే చెత్తాచెదారం పోయాలని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే ఈ విషయం మీద స్పందించి డంపింగ్ యార్డ్ ను కొనసాగించాలని సూచించారు

గ్రామాల్లో సర్పంచి పదవి కాలం ముగిసి సంవత్సరమైనప్పటికీ ఎన్నికలు జరపడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పాలనలేక అనేక సమస్యలు పరిష్కారం కాక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని డ్రైనేజ్ సమస్యతీవ్రంగా ఉందనివెంటనే అండర్ డ్రైనేజీ నిర్మించాలని ప్రజా పాలన పేరుతోనూతన పెన్షన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు లాంటి వాటితో పాటు అనేక వ్యక్తిగత సమస్యలుపరిష్కారం కోసం దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారని ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు పెండింగ్లో ఉన్నాప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి వారి ఇబ్బందిని తీర్చాలని కోరారు గ్రామంలో వందల ఎకరాలు అడుగున భూగర్భ జలాలు ఎండిపోయి సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయినాయని వాటికి నష్టపరిహారం ఎకరానికి 50 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులచే పరిశీలన చేసి ప్రకటించాలని ఆరుగాలం కష్టం చేసి పండించే రైతులను ఆదుకోవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి రమేష్ మండల కమిటీ సభ్యులు కొల్లూరు సుధాకర్ మాజి వార్డ్ మెంబర్ కొల్లూరి వరప్రసాద్ మాలతి కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కొల్లూరు నగేష్ కొల్లూరు శ్రీహరి కొల్లూరు నాగరాజు కొల్లూరు ప్రవీణ్ నాగరాజు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ ఎత్తి వేయాలని మెయిన్ రోడ్డుపై రాస్తారోకో..

**ఆత్మకూరు (యం) మార్చి 16(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రమంలో ప్రధాన రహదారిపై బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అసెంబ్లీలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పై వేసిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ఆత్మకూరు మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎండిపోతున్నటువంటి పంటలను ప్రభుత్వం పరిశీలించి రైతులకు వెంటనే నష్టపరిహారం క్రింద 25000 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పల యాదవ్, జిల్లా నాయకులు కోరె భిక్షపతి,మండల నాయకులు ఇంద్రారెడ్డి,ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ యాస కవిత,



పల్లెర్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మహిళా మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ,మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, కొండపల్లి అబ్బసాయిలు, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, గొడ్డేటి శ్రీనివాస్ యాదవ్, ఎలిమినేటి ఎలేందర్, మాద సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, ఎండీ అహ్మద్, చిన్నం ఇస్తారి,జోగు స్వామి, చుంచు చంద్రయ్య,కదిరె నవీన్,ఎలిమినేటి మహేష్,బూడిద వెంకటేష్ గౌడ్ , పల్లెర్ల గ్రామ యూత్ అధ్యక్షులు యాట మల్లికార్జున్, పంజాల రాజు,జెట్ట మహేష్ ,కొమ్మరాజుల ఉదయ్, ఎలిమినేటి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు 2,000 కోట్లు ప్రకటించాలి

## తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య



**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు 2000 కోట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటిలక్ష్మీ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నాడు మోత్కూరు మున్సిపాలిటీలోని పద్మశాలి కాలనీలో స్ఫూర్తి భవనంలో చేనేత కార్మికులతో సమావేశమై మాట్లాడారు అనంతరం ఆ సంఘం రాష్ట్ర.ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత చేయూత పేరుతో త్రిఫ్ట్ పండు పథకం కింద ఒక చేనేత కార్మికుడికి 1200 ఒక చేనేత అనుబంధ కార్మికురాలికి 600 చొప్పున పథకం అమలు చేస్తామని పరిశీలించి కొనసాగిస్తున్నారని.. వాస్తవానికి ఒక అనుబంధ కార్మికురాలికి 800 చొప్పున మరియు మరొక అనుబంధ కార్మికుల కి 600 చొప్పున కట్టుకునే విధంగా చూడాలనన్నారు.చేనేత భరోసా పేరుతో కార్మికుడికి సంవత్సరానికి 18000 అనుబంధ కార్మికులకు 6000 చొప్పున ప్రభుత్వం ప్రకటించి ఇప్పటికీ ఎలాంటి కార్యాచరణ లేదనన్నారు. ప్రభుత్వం ప్రకటించిన చేనేత భరోసా కార్యక్రమాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేసిందని అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తుందని..వాస్తవానికి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి 2013 సం..లో ఇప్పటివరకు ఎన్నికలు జరగలేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటనలు చేసి నేడు అధికారంలో రాగానే పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టు మహిళా సంఘాలకు సభ్యురాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు ఇస్తామని చెప్పారని ఆ చీరలు ఉత్పత్తి తిరిగి పవర్లూమ్ వాళ్లకి ఇచ్చారని దానివల్ల చేనేత పరిశ్రమకు ఏలాంటి లాభం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమను అధ్యయనం చేసి ప్రతి చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వంగరి రాములు,సుంచు లక్ష్మయ్య ,వేముల నర్సయ్య, రేగోటి శ్రీనివాస్, దోర్నాల మత్స్యగిరి జల్లి సోమయ్య ,పెండెం రాజారాం ,ఏలూరు మత్స్యగిరి ,పోచం రాజు ,వాసు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఆత్మకూర్ (ఎం) మార్చి 16(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై తిమ్మాపురం %ఇ% రోడ్డు వద్ద ద్విచ్రవాహనాన్ని డి కొట్టిన టీ యస్ ఆర్ టీ సీ బస్సు ప్రమాదంలో ద్విచక్రా వాహనంపై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడం తో 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుంటే మార్గ మధ్యలో మృతి చెందడం జరిగింది. మృతుడు చామల రమేష్ (34) తిమ్మాపురం గ్రామస్థుడుగా గుర్తింపు మృతినికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.మృతి ని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ కృష్ణయ్య తెలిపినారు



# భూగర్బ జలాల కోసం శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించాలి

## - భూగర్భ జల శాస్త్రవేత్త నీలం సుమన్

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):** వెదరింగ్ పద్ధతుల వల్ల నీటిని పట్టుకునే గుణాన్ని కలిగి ఉంటాయని, మరి వీటిని రైతులు అశాస్త్రీయ పద్ధతుల వల్ల బోర్లు వేసుకుంటే , ఎంత లోతు లో పగుళ్లు ఉన్నాయి అనే విషయం తెలియక, ఎంత లోతు వేసుకోవాలి అనేది తెలియక ,సరైన సక్సస్ నీ పొందలేక ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారని భూగర్భ జల శాస్త్రవేత్త నీలం సుమన్ అన్నారు. శనివారం మీడియాతో వారు మాట్లాడుతూ ఇప్పటికీ గడచిన ఫిబ్రవరి నెల లోనే నీటి జల మట్టం తగ్గి ఇప్పటికే రైతులు వందల బోర్లు వేసుకునినష్టపోయారు.నష్టపోతున్నారు.జిల్లా పరిధిలో భూగర్భ జలాల కోసం శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించి రెసిస్టివిటి మీటర్లు, భువన్ మ్యాప్స్‌లు ఉపయోగించి ,రైతుల సొంత భూముల్లో నీటి లభ్యత ప్రాంతాలని కనిపెట్టి మంచి వాటర్ పాయింట్ పని చూపిస్తూ.సైన్స్ వైపు అడుగులు వేయాలని కోరుతూ, వీరవెల్లి, కొరటికల్, తుర్కపల్లి, యాదగిరి గుట్ట, ఆలేరు,కొలనుపాక, రాజాపేట్,బొమ్మల రామారం,వలిగొండ,రామన్నపేట,మోత్కూరు, అడ్డగుడూరు, అరూర్ మొదలగు గ్రామాల్లో నీటి కోసం ప్రయత్నం చేసి,ఎన్ని సక్సెస్ ఫుల్ బోర్లని డ్రిల్లింగ్ కోసం రికమెండ్ చేసి,రైతుల భూముల్లో ఎండిపోతున్న పంటలకి నీరు అందించి ఎంతో మేలు చేస్తున్న భూగర్బ జల శాస్త్రవేత్త



సుమన్. నీలం, 20 సంవత్సరాల అనుభవం కలిగిన, సైంటిస్ట్ గాయాదాద్రి జిల్లా, మారుమూల గ్రామం, వలిగొండ మండలం గోపరాజు పల్లి, గ్రామం కి చెందిన వారు. సైన్స్ పట్ల ప్రజలకు అందుబాటులో ఉండుకుంటూ, నీటిని నిల్వ ఉంచే సూచనలు ,సలహాలు పాటించాలని సూచించారు.

## నేడు తుంగతుర్తిలో జరిగే ఎస్.సి వర్గీకరణ,
# బీసీ కులాల కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):** ఎస్.సి.వర్గీకరణ, తో పాటు బీసీ కులగణన"ను చేసి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేసేందుకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం లో ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ( ఆదివారం నాడు) కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.






# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరం భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా జాలిగం శ్రీకాంత్ ఎన్నిక

## - నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 16(వార్త వేదిక సూర్య):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి డివిజన్ అధ్యక్షులు గా యాదగిరిగుట్ట మండలానికి చెందిన జాలిగం శ్రీకాంత్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అదేశాలనుసారం, జిల్లా అధ్యక్షులు భూపతి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండం నాగరాజు ల అధ్వర్యంలో శనివారం డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్యం నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## - వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 16(వార్త వేదిక సూర్య):** విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025"అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎం.ఆర్. పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదని, దాని తయారు చేసిన తేదీ, పనిచేసే తేదీ, బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి




సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు."1986, మరియు 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై" ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. అనంతరం వినియోగదారులను చైతన్య పరిచే "వినియోగదారుల హక్కుల కరపత్రం" ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జూన్ విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జి. చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్, ఉపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్తిరెడ్డిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ద్వారా బోధన ప్రారంభం

**మోటకొండూరు,మార్చి 16(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ముత్తిరెడ్డి గూడెం ఎంపీ పీఎస్ పాఠశాలలో సి గ్రేడ్ విద్యార్థులకు ఏ ఐ ద్వారా కంప్యూటర్ తరగతులను జెడ్పీ హెచ్ ఎస్ చాడ కాంప్లెక్స్ హెచ్ ఎం బాలగంగాధర్ రెడ్డి , జెడ్పీ హెచ్ ఎస్ ముత్తిరెడ్డిగూడెం హెచ్ ఎమ్ గఫర్ కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత,ఉపాధ్యాయులు జ్యోతి, సుజాత పాల్గొన్నారు



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 15-03-2025, శనివారం**

## శ్రీస్వామి వారి ఆదాయము రూ: 40,79,877/-

**శ్రీ స్వామి వారికి 1060 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 53,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,70,300/- |
| కైంకర్యములు | - | 500/- |
| సుప్రభాతం. | - | 10,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,17,600/- |
| వ్రతాలు | - | 1,53,500/- |
| వాహన పూజలు | - | 7,800/- |
| VIP దర్శనం | - | 3,60,000/- |
| ప్రచారశాఖ | - | 13,700/- |
| పాతగుట్ట | - | 28,980/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,25,500/- |
| యాదఋషి నిలయం | - | 70,638/- |
| సువర్ణ పుష్పార్చన | - | 79,000/- |
| శివాలయం | - | 10,300/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరణి | - | 1,250/- |
| ప్రసాదవిక్రయం | - | 11,25,420/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 2,36,003/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 12,08,499/- |
| ఇతరములు | - | 6,787/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ ఎంపీపీ

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఉసిరిబండల కొత్త కాలనీలో నకిరేకల్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఒక లక్ష రూపాయల సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదగొని వెంకటేశం ,మాజీ వార్డ్ మెంబర్ మండల జానయ్య ,మల్లం మల్లేశం, కంబాలపల్లి స్వామి, కోలుకులపల్లి నరసింహ, బాణాల గోపాల్ ,మంటి మల్లేష్, నల్ల ఎల్లేష్, కోలుకులపల్లి కోటేష్, రుద్రాల విక్కి , ఆనగాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయికి ప్రత్యేక పూజలు

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నాడు గ్రామ మహిళలు కులమతాలతీతంగా బొడ్రాయికి ఇంటి ఆడపడుచులచే నీళ్లు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అర్చకులు భాస్కరభట్ల శివనందా శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజారోహణం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారము ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రాబోధిక ఆరగింపు, హారతి, మంత్రపుష్పం, తీర్థ



ప్రసాద గోష్టి, యాగశాల ప్రవేశం, మూర్తి కుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర సూక్తం, నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణం, బలి హరణం, హారతి, హారగింపు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ గోష్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు దా రెడ్డి మల్లారెడ్డి, కొంగరి కృష్ణ, మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ , మాజీ కౌన్సిలర్ దా రెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, ధర్మకర్తలు దేవి గారి ధనంజయ, మోడెపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రామ్ కుమార్ , గోదాస్ శ్రీనివాస్, దానయ్య ,పోతగల రవి , దొర గండ్ల ప్రభాకర్ , కొండమడుగు భాస్కర్ , గొలనుకొండ సుగుణమ్మ మల్లయ్య, ఇ డ మో ని ధనలక్ష్మి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఆక్టివిస్ట్స్ ఫోరం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా పుట్టల మధు ఎన్నిక

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 16(వార్త వేదిక సూర్య):**



సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా వేములపల్లి మండలానికి చెందిన పుట్టల మధు నియమితులయ్యారు.

రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అదేశాలనుసారం, జిల్లా అధ్యక్షులు కంభంపాటి పుల్లయ్య ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ ల అధ్వర్యంలో శనివారం డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా పుట్టల మధు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బం దీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే డిగ్రీ కళాశాల పీజీ కళాశాల పరీక్షలు బంద్

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎం.జి.యు.డిగ్రీ , పీజీ కళాశాల అధ్యక్షులు కూరం నాగేందర్ రెడ్డి, ఈ.సి. సభ్యులు టి.శ్రీనివాస్ రెడ్డి, చౌగోని సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం నాడు ఈ మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సి.డి.ఈ. గార్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి పట్టు భద్రులైన యువకులకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం డిగ్రీ , పీజీ కళాశాల నెలకొల్పి కళాశాలలు నడుపిస్తున్నారని, గత 3 సం.. రాలుగా నుంచి ఫీజు బకాయిల సకాలంలో రావడం వల్ల త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై పలుమార్లు మంత్రుల దృష్టికి తీసుక పోగా ఆర్.టి.ఎఫ్.ధ్వారా ప్రభుత్వమే చెల్లింస్తుందని తమతో చెప్పారని నేడు ఆర్.టి.ఎఫ్, ఎం.టి.ఎఫ్ ప్రభుత్వం చెల్లించక పోవసం వల్ల కనీసం భవన యాజమాన్యాలపై



అద్దె వేధింపులతో పాటు కళాశాల లెక్చరర్ లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనియెడల కళాశాల పరీక్షలు బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి, సైదరావు, ప్రచార కార్యదర్శి హన్మంత్ ఈ.సి సభ్యులు పి.నర్సింహ్మా, జైపాల్ రెడ్డి, జానయ్య యాదవ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## సపోర్ట్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**పిల్లల జ్ఞాపకశక్తి పెంచుకోవాలని సూచన**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం బీబీనగర్ మండలం లోని జమీలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు , సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పలు సలహాలు ఇస్తూ నేర్పించారు. తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లో చాలా చురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

**- ఆర్థిక సహాయం అందజేత**

**చిట్యాల, మార్చి 16(వార్త వేదిక సూర్య):** మండలంలోని వెలిమినేడు గ్రామం 2వ వార్డ్‌కు చెందిన రూపని ఇద్దమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణిం చారు. విషయం తెలుసుకున్న దశదినకర్మ కార్యక్రమానికి జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇద్దమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య యాదవ్, శ్రీశ్రీశ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆరూరి నరసింహ ప్రజాపతి,



వెలిమినేడు గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, అంశాల సత్తయ్య, అంతటి శోభ వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్కంటి నర్సిరెడ్డి, దేశబోయిన మల్లేష్, పబ్బు గిరి ప్రసాద్, గుర్రం జంగయ్య, ముడుపు యాదిరెడ్డి, చిట్యాల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్, ఉంగరాల పటేల్, రూపం నంద కృష్ణ, దొండ యాదయ్య, చెరుకు నాగరాజు, ఆరూరి పాండు, ఓర్సు బిక్షమయ్య, బైకాని స్వామి, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని ఆకతాయిల అల్లరి..

**ముత్తిరెడ్డిగూడెంలో క్షుద్ర పూజలు పేరిట ఆకుపచ్చ రంగు బట్టలో మిర్చీలు,ఉల్లిపాయ,పసుపు, వదిలి వెళ్ళిన వైనం**

**మోటకొండూరు,మార్చి 16(వార్త వేదిక సూర్య):** నిన్న ముత్తిరెడ్డిగుడెం గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం మరువక ముందే మళ్ళీ అదే ఇంటి పక్కన ఉన్న పన్నీరు నరసింహ (ఇంటి యజమాని) ఇంట్లో అద్దెకి ఉంటున్న పిసరీ లింగ రెడ్డి ఇంటి ముందూ ఈరోజు సాయంత్రం సంయమలో పచ్చ రంగు గుడ్డలో ఉల్లిపాయ, పచ్చిమిర్చి, పసుపు , అల్లం వెల్లుల్లి లాంటి పదార్థాలు పెట్టి మూటగా అక్కడ వదిలి వెళ్ళారు .లింగారెడ్డి బావి దగ్గర నుండి ఇంటికి వచ్చి చూసే వరకు చిన్న మూటా ఉండడంతో స్థానికులకు సమాచారం అందించాడు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు విషయంపై చర్చిస్తున్నారు.

ఇలాంటీ ఘటనలు ఆగకుండా జరగుతుండంతో గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



అధికారులు ఘటన సంబంధించిన పూర్తి వివరాలు కనుక్కొని సమస్య పరి ష్కారం చూపితేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయనీ గ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఆత్మకూరు (ఎం)మార్చి 16(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కొండపల్లి ముత్యాలు ఇంటి దగ్గర నుండి వనం చంద్రయ్య ఇంటి వరకు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో ఈ రోజు సీసీ రోడ్డు పనులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,నాయకులు కొండపల్లి ముత్యాలు, మొలుగు ఉపేందర్, దొంతరబోయిన భాస్కర్,మజ్జిగ రవీందర్,పెద్దింటి అంజి రెడ్డి,తవిటి రాజు,బద్దుల వెంకన్న, ధీగోజు సురేంద్రచారి,పోలేపాక గణేష్,కొండపల్లి సాంబ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- సుభాష్ సెంటర్‌లో నిరసన**

**యాదాద్రి భువనగిరి జిల్లా,మార్చి 16(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రం లోని సుభాష్ సెంటర్ వద్ద బిఅర్ఎస్వి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ శాసనసభ నుండి



మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వాటిని వెనకకు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్వి నకిరేకల్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్, మాజీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేష్, సీనియర్ నాయకులు ఆవుల సత్తయ్య, మహేందర్ రెడ్డి, చింటూ, భగవంతం, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):** పి.సి.సి.ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, సుధగాని యాదగిరి, కొప్పుల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకోవాలి

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):** మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఆలోచించి కొనుగోలు చేయాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమిడేల్లి పరుశురాములు అన్నారు శనివారం నాడు ఆ సంఘం ఆధ్వర్యంలో మోత్కూరులో ప్రపంచ విని యోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిం చారు.వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తికి వాటి



నాణ్యత, స్వచ్ఛత, ధర, ప్రమాణాల గురించి సమాచారాన్ని పొందే హక్కు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఊర సారయ్య సహాయ కార్యదర్శి కేశవల్ల రాజు సోషల్ మీడియా ఇన్చార్జి మద్రి కమల్ నాథ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- **రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు**
- **కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు పెంచాలి.**
- **బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15 .(వార్త వేదిక సూర్య) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 ,000 కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు స్పష్టంగా ప్రకటించిందని, ఈ నెల 19వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతుందని మొదటి బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో 9200 కోట్లు మాత్రమే కేటాయించిందని, 60 శాతం ఉన్న బీసీలకు 3శాతం నిధులు కేటాయించిందని, ఇందులో కూడా 2 శాతమే నిధులు ఖర్చు చేసింది విమర్శించారు.

గత బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణాంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారని ,ప్రస్తుతం బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన సందర్భంగా బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కులగణన అనంతరం ఈమధ్య నియమించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ఏవిధంగానైతే జనాభా ప్రకారం సామాజిక న్యాయం పాటించి బీసీ ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించారో బడ్జెట్లో కూడా జనాభా దామషా ప్రకారం నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా ఇదే విషయం అనేక సభలలో పదేపదే చెప్తున్నందున వారి మాటను గౌరవించి బీసీల అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కట్టెకోలు దీపెందర్ కోరారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, జక్కలి సాయిరాం, కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):** జిల్లావ్యాప్తంగా పంట ఎండిపోయిన వరి,మిర్చి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ (ఎం) నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల మునుగోడు, దేవరకొండ, మిర్యాలగూడ, నకిరేకల్,నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రైతుల సాగుచేసిన వరి మిర్చి పంటల కు నీరందక ఎండిపోయాయన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు ఆర్థిక నష్టాలకు గురయ్యారన్నారు. వెంటనే వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులచే గ్రామాల్లో సర్వే చేయించి ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.35 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం,సిపిఐ(ఎం) నాయకులు వీరెల్లి వెంకటేశ్వర్లు,అయితరాజ నరసింహ,పాల్వాయి రాంరెడ్డి,సాగర్ల మల్లేష్, చిన్నపరెడ్డి తదితరులు ఉన్నారు.

## 11వ వార్డులో మురికి కాలువలు నిర్మించాలి : సీపీఎం

**నల్లగొండ,మార్చి 15.( వార్త వేదిక సూర్య):** 11వ వార్డు అర్బన్ కాలనీలో మురికి కాలువలు నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు కోరారు. శనివారం 11వ వార్డు అర్బన్ కాలనీ ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో నిర్మిస్తున్న మురికి కాలువలు ఆటంకపరుస్తున్నా వారిపై చర్య తీసుకొని యధావిధిగా మురికి కాలువల నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమార్లు మురికి కాలువలు నిర్మించాలని ప్రభుత్వానికి కోరగా ప్రస్తుతం మంజూరు చేసి పనులు నడుస్తున్న సమయంలో కంకణాల రవీందర్ రెడ్డి అనే రైతు నిర్మించొద్దని ఆటంకపరుస్తున్నారని



అన్నారు. మురికి కాలువలు పూర్తయితే మురికి నీరు పొలంలోకి వస్తుందని ఆవేదనతో అడ్డుపడుతున్న రైతు సమస్యను సానుకూలంగా పరిష్కరించి మురికి కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ డ్రైనేజీ వాటర్ అంతా చివర్లో పొలాల్లోకి వెళ్లకుండా చివరిదాకా డ్రైనేజీ నిర్మాణం చేసి రైతుల, కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, అర్బన్ కాలనీ ముత్యాలమ్మ గుడి ప్రాంత ప్రజలు ఎస్ కే రఫీ, ఇడిగోటి జగన్, పొదిలి వెంకన్న, బోయపల్లి శంకర్ ,గౌరిబీ ,ప్రవీన్, రహీం, నరసింహ, ముత్యాలు, హసీనా ,జావిద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**దేవరకొండ మార్చి 15(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అభివృద్ధి కార్యక్రమాలకు పర్యటన వివరాలు ఉదయం 10.00 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ముదిగొండ రోడ్డు) యందు సిఎంఆర్ఎఫ్ మరియు కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారు. ఉదయం 11.00 గంటలకు కొండమల్లెపల్లి మండలం జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.



ఉదయం 11.30గంటలకు కొండమల్లెపల్లి మండల కేంద్రంలో వివిధ కాలనీల్లో 90లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి తెలిపారు

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రత నిరంతరం కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15.(వార్తా వేదిక సూర్య):**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు . ప్రతినెల ఈవీఎం గోదాం తనిఖీలో భాగంగా శనివారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. వారి సమక్షంలోనే ఈవీఎం గోదాం




సీల్ తేరిపించి లోపల భద్రపరిచిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఎప్పటిలాగే భద్రత నిరంతరం ఉండాలని అధికారులను ఆదేశించారు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

**బిఆర్ఎస్ కు దళితులను దూరం చేసి జగదీష్ రెడ్డిని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ యత్నం.**

**సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం న్యాయపరంగా కొట్లాడుతాం: బిఆర్ఎస్ జిల్లా లీగల్ సెల్**



**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15 .(వార్త వేదిక సూర్య)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలు ఉన్నాయంటూ జగదీష్ రెడ్డి మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అని సూర్యాపేట జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షులు నల్లకుంట్ల అయోధ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గొం డ్రాల అశోక్, న్యాయవాదులు దావుల వీరప్రసాద్ యాదవ్, తలమల్ల హసేన్ లు అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదెండ్లు క్యాబినెట్ మంత్రిగా ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనలో ఎవరికీ ఎలాంటి భంగం కలగకుండా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యవహరించారని గుర్తు చేశారు. స్పీకర్ కుటుంబానికి పెద్ద అని అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలనడాన్ని తప్పుపడుతూ కుట్రపూరితంగా బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడం తగదన్నారు. జగదీష్ రెడ్డి దళిత వ్యతిరేకి అని దళిత సంఘాలను ఉసిగొలిపి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డి విద్యార్థి ఉద్యమం మొదలు నేటి వరకు దళిత బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని అన్నారు. రైతులకు నీళ్లు లేవని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ప్రజలు ఎక్కడ బిఆర్ఎస్ కు దగ్గర అవుతారో మాకు ఎక్కడ దూరం అవుతారో అనే భయంతో కాంగ్రెస్ కుట్రపూరితంగా జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ విధించింది అన్నారు. బి ఆర్ ఎస్ కు దళితులను దూరం చేసి మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు ప్రభుత్వం పన్నాగం పన్నిదని అన్నారు. జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని రేవంత్ రెడ్డికి డైవర్షన్ పాలిటిక్స్ వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు నిలదీస్తాయని కొన్ని సంఘాలను రెచ్చగొట్టి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నాడని అన్నారు. అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి మాట్లాడిన తీరును యావత్ తెలంగాణ వీక్షించిందని లైవ్ వీడియోలు కూడా ఉన్నాయని జగదీష్ రెడ్డి తప్పు మాట్లాడలేదని ప్రజలు అంటుంటే జగదీష్ రెడ్డి స్పీకర్ ను అవమానించాడని సస్పెన్షన్ విధించడం పట్ల తెలంగాణ ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వెంటనే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను ఎత్తివేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించడంతో పాటు న్యాయపరంగా పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు డపుకు మల్లయ్య, తొగటి మురళీ,ఎండి లతీఫ్, మీలా రమేష్, జెసి చంద్రమౌళి, మీసాల శ్రీను, రేగట్టే శంకరయ్య,ఊట్కూరి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, తదితరులు ఉన్నారు.

# ఇండ్ల స్థలాల భూమిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణి చేయాలి

**పాలడుగు నాగార్జున సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**





**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం 2009 సంవత్సరంలో ఇండ్ల స్థలాలకొరకు 3 ఎకరాల భూమిని సేకరించ్చిందని వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈరోజు మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామం లో పేదలతో కల్సి పరిశీలించడం జరిగింది. అనంతరం మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. ప్రభుత్వం సేకరించిన ఇండ్ల స్థలాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అనారులు ఆక్రమించుకొని అమ్ముకునే పరిస్థితి ఉందని తెలిపారు. ఎర్రగండ్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 724 లో 9 ఎకరాల భూమి సేకరించి అది నిరూపియోగంగా ఉందని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇందుర్తి గ్రామంలో సేకరించిన భూమిలో కొందరు అక్రమార్కులు ఆక్రమించుకొని అమ్ముకుంటున్నారనే పరిస్థితి తెలిసింది స్థానిక మండల తహసిల్దార్ బక్క శ్రీనివాస్ గారికి వినతిపత్రం ఇచ్చి వెంటనే సర్వే నిర్వహించి భూములను కాపాడి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షంలో తామే పేదలతో కలిసి గుడిసెలు వేపిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈనెల 24, 25, 26 తేదీలలో తాసిల్దార్ కార్యాలయం జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగే ధర్నాను మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు నీలకంఠం, రాములు, రామలింగాచారి దామెర లక్ష్మి, ఏరుకొండ రాఘవేంద్ర, మందడి యాదగిరి రెడ్డి ,గిరి,సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ**



**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15.(వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రధానంగా విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తగిన వాటా లభించాలనే లక్ష్యంతో ఉద్యమిస్తున్నామని, ఈ ఉద్యమానికి న్యాయం జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ డిమాండ్ చేశారు.

నల్గొండ పట్టణంలో కలెక్టర్ కార్యాలయం ముందు గత 5 రోజులుగా జరుగుతున్న రిలే కొనసాగుతున్నాయి . నిరవధిక దీక్షలను ఉద్దేశించి ఇరిగి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల గత డెబ్బై ఏళ్లుగా విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ప్రస్తుతం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో వర్గీకరణను అమలు చేయకపోతే మాదిగలకు ఘోరమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు తెలంగాణలో భర్తీ అవుతున్న ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించి అమలులోకి తీసుకురావాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నెల 17 న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ దీక్షలో ఎం ఎస్ పి నల్గొండ నియోజక వర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ ఎంఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ. ఎం ఎం ఎస్ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ మాదిగ టౌన్ అధ్యక్షుడు మాసారం వెంకట్ మాదిగ . సీనియర్ నాయకుడు బొజ్జ రాబర్ట్ మాదిగ .ఎం ఆర్ పి ఎస్ నాయకుడు బొజ్జ నాగరాజు మాదిగ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌లపై పోలీస్ నిఘా

- - అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవు.
- ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రమోట్(ప్రోత్సాహించే) వారి సమాచారం అందించాలి.
- మోసపూరిత ప్రకటనలు, సందేశాలు నమ్మవద్దు.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ




**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 15 .(వార్త వేదిక సూర్య):** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించినా కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ కె నరసింహ హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందన్నారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు అన్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవనీ, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందనీ, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయనీ వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని.

ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని, వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడినా ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుందనీ, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని, ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ నరసింహ సూచించారు.

# తోలు ఉత్పత్తిదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**



**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండలం చిట్టెంపాడుగ్రామాంలో నిరుపేదలుగా ఉన్న దళితులు గత 40 ఏళ్లగా తోలు ఊనకం ఉత్పత్తి మీదనే ఆధారపడిన 40 కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు ఈరోజు నాంపల్లి మండలం చిట్టెంపహాడ్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ పోరు బాటలో భాగంగా తోలు ఊనకం దారుల కుటుంబాలను కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి తోలును సేకరించిన ఉత్పత్తి చేయడానికి అవసరమైన ముడి సరుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడి చెక్క కొరత తీవ్రంగా ఉందని కనీసం నీటి వసతి లేదని సొంత భవనం కూడా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని వారు తమ ముందు గోడు వెళ్ళబోసుకోవడము జరిగింది. ప్రభుత్వాలు మారినప్పుడు అనేక వాగ్దానాలు చేయడం తప్ప దళితులకు తోలు ఉత్పత్తిదారుల పైన కనీసం శ్రద్ధ లేదని అన్నారు. దళిత బంధు అంబేద్కర్ పేర్లు మారినై తప్ప దళితులకు వన పూరిందేమీ లేదని తెలిపారు తంగేడు చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిట్టెంపహాడ్ గ్రామ దళితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తోళ్ల పరిశ్రమలకు ప్రత్యేక భవనము నిర్మించినప్పటికీ శిధిలావస్థకు చేరిందని ప్రభుత్వము నిధులు కేటాయించి 20 లక్షలతో భవనం నిర్మాణం చేయించాలని కోరారు. తోలు ఉత్పత్తి కొనసాగించుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేకంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. తోలు ఉత్పత్తి చేసిన తర్వాత మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం లిడ్ క్యాప్ ద్వారా అవసరమైన యంత్ర పరికరాలను కూడా అందించాలని తెలియజేయడం జరిగింది ఈనెల 24 25 తేదీల్లో నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అదే విధంగా ఈనెల 28న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రాఘవాచారి పెరుమాండ్ల కృష్ణ, బుషిపాక సాయిలు,బుషిపాక ముత్తయ్య, బుషిపాక ప్రసాద్ బుషిపాక శ్రీను, రాములు, యాదయ్య , లక్ష్మయ్య, బజారు, పెద్దయ్య , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.






# కార్లలో అక్రమంగా తరలిస్తున్న 22 కిలోల గంజాయి పట్టివేత

### 5గురు నిందితుల అరెస్ట్, రెండు కార్లు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం

**చౌటుప్పల్, మార్చి 15(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శనివారం ఎస్ఓటి టీం, లోకల్ పోలీస్ లు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన రెండు కార్లను ఆఫీ తనకి చేయగా అందులో 22 కిలోల నిషేధిత గంజాయి ప్యాకెట్లు కనిపించగా గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న స్విఫ్ట్ కారు, మహేంద్ర తార్ కార్లను ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి 22 కిలోల గంజాయిని, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రధనం ప్రకారం డ్రైవర్లుగా పని చేసే హైదరాబాదులోని బాలాపూర్ ఎర్రకుంటకు చెందిన మహమ్మద్ అలీముద్దీన్ (32), సంతోష్ నగర్ కు చెందిన అబ్దుల్ అసిఫ్ (26), మోసిన్ ఖాన్ (26), చంద్రాయన్ గుట్టకు చెందిన మహమ్మద్ అమీర్ (26), సంతోష్ నగర్ కు చెందిన ఎలక్ట్రిషన్ సయ్యద్ ఇస్మాయిల్ (24), ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుండి రెండు కార్లలో హైదరాబాదుకు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా తమకు అందిన పక్కా సమాచారం మేరకు వారిని పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు.

# మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆకస్మిక మృతి, పలువురు నివాళులు

**చౌటుప్పల్, మార్చి 15(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం లోని అరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన నిస్వార్థ నాయకుడు మునగాల దామోదర్ రెడ్డి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న చౌటుప్పల్ మండలంలోని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శనివారం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.





ఈ కార్యక్రమాలలో గ్రామ మాజీ సర్పంచులు మునగాల తిరుపతిరెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, జాల మల్లేష్ యాదవ్, మునగాల మహిపాల్ రెడ్డి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, ఎన్నికల ఇంచార్జీ గోపనబోయిన మహేశ్ యాదవ్, జిల్లెల మాసిరెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, కొంతం వెంకట్ రెడ్డి, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు

### బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్సిరాం జయంతి వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 15(వార్త వేదిక సూర్య):** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం 91వ జయంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ పట్టణంలో పార్టీ మాండల అధ్యక్షులు మాధ రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు కత్తుల పరమేష్ ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయన చిత్రపటా



నికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. బహుజనుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు మస్కు ఉదయ్, నాయకులు గడ్డమీది బాబురావు, సుక్క సుదర్శన్, ఎర్రోళ్ల ఇస్తారీ, మాధ యాదగిరి, సయ్యద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి

**చౌటుప్పల్,మార్చి 15(వార్త వేదిక సూర్య):**
సర్వే నెంబర్ 252లోని రెండు ఎకరాల భూమిలో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన 36 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని, కొత్త ఇండ్లల్లో రావుల కిష్టయ్య ఇంటి నుండి వడ్డెబోయిన స్వామి ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి.. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు పల్లెర్ల వినోద్, నార్కాడపు గోపాల్, జంగంపల్లి రాములు, నార్కాడపు స్వామి, పల్లెర్ల పెద్ద అంజయ్య, ఎలిమినేటి అయియ్య, పల్లెర్ల పెద్ద స్వామి, దప్పు పోచమ్మ, పల్లెర్ల స్వామి, లాలయ్య అంజయ్య, లింగయ్య, శ్రీనివాసు, మల్లమ్మ, భారతమ్మ, జానమ్మ, పద్మ, రాంనర్సమ్మ ,అంజమ్మ, జంగంపల్లి రాములు, ఎలిమినేటి ఐలయ్య, కిషన్, స్వామి, రమేష్ , సాయమ్మ , సుగుణ, లక్ష్మి, మాతమ్మ , శంకరమ్మ , శ్రీశైలం , సుగుణ, పద్మ , శ్రీనివాస్ , లాలయ్య పాల్గొన్నారు.







# ఘనంగా కాంగ్రెస్ నాయకులు దేప రాజు, పోలోజు శ్రీనివాసచారిల పుట్టినరోజు వేడుకలు

**చౌటుప్పల్,మార్చి 15(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులోని కాంగ్రెస్ నాయకులు దేప రాజు మరియు పోలోజు శ్రీనివాసచారి నాయకుల పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి రాజు నివాసం వద్ద ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు కాంగ్రెస్ నాయకుల పుట్టినరోజు ఒక రోజే కావడంతో కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల సాయి గౌడ్, కానుగు మధు, పుసుకూరి మహేష్, దేప నరేష్ ఎన్నం బాలరాజు, ఎస్ కే ఆజామ్, ఎస్కే సలీం, ఎస్కే సమీర్, ఎక్కల దేవి శివ, ఎక్కదేవి కుమార్, ఏక్కల దేవి హరి, మారగోని మహేష్, మారగోని సురేష్, దేప మహేష్, కోడి మధు, బన్నీ, దేప చంద్రశేఖర్, ఎండీ ఖలీల్, బాతరాజు లింగస్వామి, మెరుగు ప్రవీణ్, గుడేటి ప్రవీణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సృష్టికి మూలం స్త్రీ.. స్త్రీ శక్తిని కాపాడుకుందాం..

### - చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి

**యాదాద్రి భువనగిరి,మార్చి 15(వార్త వేదిక సూర్య):**
సృష్టిలో స్త్రీ శక్తి ఉన్నతమైనదని ప్రకృతికి మరోపేరు స్త్రీ అని అమ్మను పూజించి ,ఆలీని ప్రేమించి ,కూతురుని దీవించి , ముఖ్యంగా స్త్రీని గౌరవించలని ప్రముఖ కవి చేయూత ఫౌండేషన్ చెర్మన్ పుడమి రత్న అవార్డు గ్రహిత వాకిటి రామ్ రెడ్డి పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా పులిగిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారిని సంధ్య మరియు సెక్రటరి సైదులు అద్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమములో చేయూత ఫౌండేషన్ మరియు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మరియు పాలేర్ల



నరసింహ్మా సౌజన్యంతో ముప్పైమూడు మహిళా ఉద్యోగినిలకు శాలువ మరియు నారి శక్తి పురస్కారంతో మెమెంటో అందించి శాలువతో ఘణంగా సత్కరించారు .ఈ సందర్భముగా ప్రత్యేక అధికారిని సంధ్య మాట్లడుతూ మా సేవలను గుర్తించి స్వచ్ఛంద సంస్థలు గ్రామంలోని వివిద రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ఇంత గొప్పగా సన్మానించడం ఆనందం కలిగిందని పేర్కొంటు , స్వచ్ఛంధ సంస్థల నిర్వహకులు వాకిటి రామ్ రెడ్డి చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మరియు పాలేర్ల నరసింహ్మా కృత్ణతలు తెలిపారు .ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు జక్క వెంకట్ రెడ్డి కొమ్మిడి లక్ష్మ రెడ్డి మాజీ ఎం పి టి సి బండారి ఎల్లయ్య కారోబార్ పైళ్ళ గణపతి రెడ్డి,పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ,హైమవతి ,పల్లెదావఖానా ఎ యన్ యం స్వరూప అంగనివాడి సిబ్బంది ,ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మాలతి , మల్లారెడ్డి,దొడ్డి బిక్షపతి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట...

### - గోశిక కరుణాకర్ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

**చౌటుప్పల్, మార్చి 15(వార్త వేదిక సూర్య) :**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని స్థానిక సమస్యలపై సిపిఎం పోరు బాటను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బత్తుల దాసు అధ్యక్షతన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం




చేసి ఆయా సమస్యల సాధనకై చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని ఇండ్లు ఇళ్ల స్థలాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణాలు స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల సాధనకై పోరాటం చేయాలనే అన్నారు చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడం వల్ల ఇంటి పన్ను మాత్రం పదింతలు పెరిగింది తప్ప సమస్యలు మాత్రం అలానే ఉంది అన్నారు.

ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బండారు నరసింహ పర్నె ధర్మారెడ్డి సప్పిడి శ్రీనివాసరెడ్డి జంగయ్య మోగదాల రాములు బొడ్డు అంజిరెడ్డి బొమ్మ కంటి కృష్ణ ఎండి జానీ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం

### - సుర్వి యాదయ్య గౌడ్

**నల్లగొండ టౌన్, మార్చి 15 (వార్తా వేదిక సూర్య):**
మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాలను నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ..శనివారం బీఆర్ఎస్ నారాయణపూర్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాక్షేత్రంలోకి రేవంత్ రెడ్డి వస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడుతామన్నారు.

తదనంతరం కోతులపురం గ్రామంలో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లుకు అరువురాలైన నోముల శివాని భర్త సుకుమార్ కి



గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రం అందజేసి ఇపుడు ఇండ్లు కట్టుకోవడానికి అధికారులను కలువగ మి యొక్క ఇండ్లు రద్దు చేశారు. అని చెపుతున్నారనీ మండలంలో నిజమైన అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందిస్తూ లేని యెడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయి అని హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్ రెడ్డి , జిల్లా నాయకులు



జక్కిడి ధన్వంత్ రెడ్డి, శివరాత్రి విద్య సాగర్, బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, తిరుమలేశ్, వీరమాళ్ల జంగయ్య, గంగాదేవి సత్తయ్య, వడ్డేపల్లి గలయ్యా, శ్రీనివాస్, రాసల వెంకటేష్, యువజన నాయకులు రాచకొండ గిరి, జక్కిడి యాదిరెడ్డి, బోయ శ్రీరాములు, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు పగిల్ల శ్రీకాంత్ , బి ఆర్ ఎస్ వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్, నోముల సుకుమార్, ఏర్పుల లింగస్వామి గుండు లింగన్న గౌడ్ సుర్వి లింగస్వామి మహేందర్, చిలివెరు శంకర్, సిరిపంగి గలయ్యా, ఎల్లయ్యా, పక్కీర్, తదితరలున్నారు.

# ప్రయాణికుల అవస్థలు ఎవరికి పట్టవా...

### ఇంకా ఎన్నాళ్ళు ఈ రోడ్డు విస్తరణ పనులు..

**నాంపల్లి మార్చి 15 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
చండురు మండలం ఇడికూడ గ్రామం నుండి నాంపల్లి మండలం మీదుగా కొండమల్లేపల్లి వద్ద నాగార్జున సాగర్ రోడ్డు కలిసే డబల్ రోడ్డు విస్తరణ పనులు గత కొన్ని రోజులుగా నత్త నడకన నడుస్తు న్నాయి. ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల ఆలస్యం ఇంకా ఏదైనా సమస్య తెలియదు కానీ ,పనులు ఆగిపోవడం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. నిత్యం రద్దీగా వుండే ఈ రోడ్డు పనులు ఆగిపోవడం మూలన రోడ్డు విస్తరణ కొరకు రోడ్డు పెకిలించడంతో అంత మట్టిరోడ్డుగా మారిపోయి,అసలే ఇది వేసవి కాలం కావడంతో,బాగా దుమ్ము , ధూళి వలన ప్రయాణీకులు అనారోగ్యాల బారిన పడుతున్నారు,అంతే కాక ముద్దు





వాహనం వెనక వచ్చే వాహనానికి దారి కనిపించడం లేదు, ముందు పెద్ద వాహనం వెళుతుంటే ,వెనక వెళ్లే చిన్న వాహనాల సంగతి చాలా ఘోరంగా వుంటుంది,వాహనాలు కూడా చెడిపోతునాయి అని డ్రైవర్ లు వాపోతున్నారు. దయచేసి పనుల వేగం పెంచి దుమ్ము నుండి కాపాడాలి అని చండురు,నాంపల్లి మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

1.ఫోటో నాంపల్లి సతీష్ (మల్లపురాజ్ పల్లి గ్రామం,నాంపల్లి మండలం) రోడ్డు విస్తరణ జరపడం మంచి పనినే కానీ ,ఇంత ఆలస్యం గా పనులు చేసి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం సారి కాదు,ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటం ఆడకుండా వేగంగా పనులు పూర్తి చేయాలి.

2 ఫోటో మహ్మద్ సలీం (తిరుమలగిరి గ్రామం ,నాంపల్లి మండలం)
పనులు మండగొండిగా జరగడం వలన ప్రజలు దుమ్ము ధూళితో అనేక సమస్యలు ఎదురుకుంటున్నారు,



వాహనాలు తొందరగా రిపేర్‌కి వస్తున్నాయి, అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలి.

# మెగాస్టార్‌కు అనిల్ పెద్ద టాస్క్

మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోయే చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు పెంచేసింది. మెగా ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కలిగించే సినిమా వస్తుందని అనిల్ రావిపూడి ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎడాపెడా నవ్వించే స్క్రీన్‌ప్లే,



మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామాతో ఓ ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాను డిజైన్ చేస్తున్నాడట. అయితే ఈ సినిమాకు మ్యూజిక్ ఎవరు అందిస్తారనే విషయంపై గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఆ సస్పెన్స్‌కు దాదాపు తెరపడినట్లే అని తెలుస్తోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు చార్ట్‌బస్టర్ ఆల్బమ్ ఇచ్చిన భీమ్స్ సిసిరోలియోను మెగాస్టార్ మూవీకి సంగీత దర్శకుడిగా తీసుకున్నట్లు టాక్. ఇంకా అఫీషియల్ గా క్లారిటీ రాకపోయినా దాదాపు అతనే బెస్ట్ అని అనిల్ డిసైడ్ అయ్యారట. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భీమ్స్ ఈ సినిమాలో నాలుగు పాటల్ని ఇప్పటికే కంపోజ్ చేసేశాడట. ఇది మెగాస్టార్ సినిమాలకు ఇప్పటివరకు లేని ట్రెండ్ అని చెప్పుకోవాలి. సాధారణంగా సినిమాకు స్క్రిప్ట్ పూర్తి అయ్యాక, ఒకట్రెండు షెడ్యూల్స్ అయిన తర్వాత మ్యూజిక్ వర్క్ ప్రారంభమవుతుంది. కానీ అనిల్ రావిపూడి తన స్టైల్ లో ముందుగానే మ్యూజిక్ వర్క్‌ను కంప్లీట్ చేయిస్తున్నాడు. అందులోనూ భీమ్స్ ప్రస్తుతం మాస్ ఆల్బమ్‌లకు స్పెషలిస్ట్‌గా మారిపోయాడు. 'మ్యాడ్,' 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి సినిమాలకు ఇచ్చిన పాటలు ఎంతగా వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక చిరు సినిమాలో అద్భుతమైన మాస్ బీట్‌తో ఒక పాట, మరో పూర్తి ఫోక్ సాంగ్ ఉండబోతున్నాయని టాక్. ఇప్పటి వరకు వచ్చిన సమాచారం ప్రకారం, వీటిలో ఒక పాట ఏకంగా మెగాస్టార్ ఫ్యాన్స్ కు పునకాలు తెప్పించేలా ఉంటుందట. ఇంకా షూటింగ్ మొదలుకాకముందే ఈ తరహా వర్క్ కొంత వరకు ఫినిష్ అవ్వడం చాలా గ్రేట్. అసలే నెక్స్ట్ సంక్రాంతిని టార్గెట్ చేస్తూ వస్తున్న సినిమా కాబట్టి ముందే మ్యూజిక్ వర్క్ ఫినిష్ అయితే పెద్ద భారం తగ్గుతుంది. భీమ్స్ ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా మారిపోయాడు. మీడియం రేంజ్ సినిమాలే కాకుండా, పెద్ద హీరోల సినిమాలకు కూడా తన సత్తా చాటుతున్నాడు.



# 'తెలుసు కదా' అంటున్న సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అప్ కమింగ్ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా పరిచయం అవుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఎమోషన్స్, కలర్స్, లైఫ్ సెలబ్రేషన్‌గా ఉంటుందని హామీ ఇస్తోంది. హోలీ సందర్భంగా, పండుగ సారాంశాన్ని పర్ఫెక్ట్‌గా చూపించే స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో సిద్ధు, రాశి, శ్రీనిధి అందరూ కలిసి పండుగను ఆనందంగా సెలబ్రేట్ చేసుకుంటూ కలర్ ఫుల్‌గా కనిపించారు. సిద్ధూ సాంప్రదాయ కుర్తా ధరించి కనిపించగా, రాశి, శ్రీనిధి చీరలలో చక్కదనం జోడించారు. వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోతున్నాయి. తెలుసు కదా కూడా పండుగలాగే ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని ఈ విజువల్ ప్రామిస్ చేస్తోంది.

# మార్చి 21న ది సస్పెక్ట్

ది సస్పెక్ట్ తెలుగు చిత్రం మార్చి 21న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ కి రెడి అయ్యింది. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం లో రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ తదితరులు నటించారు. ఈ సినిమాకి రాధాకృష్ణ గర్నెపూడి దర్శకత్వం వహించగా టెంపుల్ టౌన్ టాకీస్ బ్యానర్ మీద కిరణ్ కుమార్ నిర్మించారు. క్రైమ్ థ్రిల్లర్ గా ది సస్పెక్ట్ కొత్తకోణంలో పరిశోధన మరియు ఒక హత్య చుట్టూ జరిగే కథ. కిరణ్ కుమార్ నిర్మాతగా టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో రాబోతున్న ది సస్పెక్ట్ చిత్రం ప్రేక్షకులకు కొత్త ఫీల్ ఇస్తుంది అని చిత్ర యూనిట్ తెలియచేసారు. ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించిన కెమెరామెన్ రాఘవేంద్ర, మ్యూజిక్ డైరెక్టర్ ప్రజ్వల్ క్రిష్, ఎడిటర్ ప్రవీణ్ ప్రతిభ చిత్రంలో కనబడుతుంది.




### ఇంటెన్స్ ప్రీ-టీజర్

# 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ %నా/రా% వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఇప్పటికే ఫస్ట్ లుక్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. మూవీ ప్రీ-టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రాబోయే ఇంటెన్స్ యాక్షన్, ఉత్కంఠను రుచి చూపించే అద్భుతమైన ప్రీ-టీజర్ విడుదలతో ఉత్సాహం న్యూ హైట్స్ కి చేరుకుంది. ప్రీటీజర్ లో కళ్యాణ్ రామ్ ఒక పడవపై కూర్చుని, సముద్రం వైపు చూస్తూ తన చూపులు కదలకుండా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన అతని చొక్కా, అతని చుట్టూ ఉన్న అల్లకల్లోలాన్ని సూచిస్తుంది, పడవలు దగ్గరకు వస్తున్నప్పుడు అతని ఫెరోషియస్ లుక్ జరగబోయే పెద్ద యుద్ధాన్ని చూస్తోంది. ప్రీ-టీజర్ జరగబోయే బ్లాస్ట్ కి టోన్ సెట్ చేసింది. ఇది యాక్షన్ రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన నేపథ్య సంగీతం పవర్ ఫుల్ గా వుంది. టీజర్ మార్చి 17న విడుదల అవుతుంది.




### 'మోగ్లీ 2025'

# బర్త్ డే స్పెషల్ పోస్టర్



తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత నెలలో ప్రారంభమైంది.

రోషన్ కనకాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిర్మాతలు ఒక అద్భుతమైన కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇంటెన్స్ లుక్, మెడ గొలుసులా వేలాడుతున్న గద, చేతి చుట్టూ చుట్టబడిన వస్త్రం, అతని పాత్ర యొక్క వ్యక్తిత్వాన్ని ఎలివేట్ చేస్తుంది. మోగ్లీ 2025 లో అతని పాత్ర యొక్క యాక్షన్-ప్యాక్డ్ స్వభావాన్ని సూచిస్తోంది. సినిమా గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్ గా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.



# 'రైస్ మిల్' షూటింగ్ పూర్తి

శ్రీ మహా ఆది కళాక్షేత్రం ప్రొడక్షన్స్ నెంబర్ 1గా తెరకెక్కుతున్న చిత్రం 'రైస్ మిల్'. యూత్ ఫుల్ డ్రామాగా రూపుదిద్దుకోబోతోన్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్దంగా ఉంది. లౌక్య, మేఘన, హరీష్, కార్తిక్, వరుణ్, కేశవ, దిల్ రమేష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కనున్న ఈ చిత్రంతో సి.ఎం.మహేష్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా..ఎమ్.వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ సాయిని నిర్మిస్తున్నారు. బి.ఆర్.రాజేష్ సహ నిర్మాతగా, సుధాకర్ విశ్వనాధుని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యువత గ్రామాలకు, గ్రామాలు దేశానికి వెన్నెముక అనే కాన్సెప్ట్ తో రైస్ మిల్ చిత్ర కథాంశం ఉంటుంది. కేవలం 21 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకొని ఈ వేసవిలో విడుదలకు సిద్దంగా ఉంది. హైదరాబాద్ మరియు చుట్టు పక్కల గ్రామాల్లో ఈ చిత్ర షూటింగ్ జరుపుకుంది. ఉగాది సందర్భంగా ఈ చిత్ర సాంగ్స్ ను మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాలో 5 బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి.



# రాబిన్ హుడ్ నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ పోస్టర్

హీరో నితిన్ మోస్ట్ ఎవైటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్ హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. ఈ చిత్రంలో ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఒక ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఈ చిత్రం నుండి అతని ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. డేవిడ్ వార్నర్ షార్ట్ హెయిర్ కట్ లో ట్రెండీ దుస్తులు ధరించి పోస్టర్ లో ఫుల్ స్వాగ్ తో ఆకట్టుకున్నారు. అతని చిరునవ్వు, కూల్ ఎక్స్ ప్రెషన్ ఎట్రాక్టివ్ గా వున్నాయి. స్పాట్లైట్ అతని మెరిసే ముఖాన్ని హైలైట్ చేస్తుంది. రాబిన్ హుడ్ లో వార్నర్ పాత్ర అతిధి పాత్ర అయినప్పటికీ, అతని ప్రపంచ ప్రజాదరణ, మ్యాసీవ్ సోషల్ మీడియా ఫాలోయింగ్ అతని ప్రజెన్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రంతో అతని అసోషియేషన్ భారీ సంఖ్యలో ప్రేక్షకులను అలరించనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్‌గా, రాం కుమార్ ఆర్ట్ డైరెక్షన్ నిర్వర్తిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**